GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**

**విశాఖపట్నం**

---

# ఉత్సాహంగా గీతం 'వర్సిటీ అంతర్‌కళాశాలలక్రీడలు

# మహిళల వాలీబాల్ విజేత బెంగళూరు జట్టు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా మంగళవారం ప్రారంభం ఆయిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలు బుధవారం తేది 07-03-2018 న ఉత్సాహంగా సాగాయి.పోటీలలో రెండవ రోజు జరిగిన వివిధ క్రీడల ఫైనల్ పోటీల ఫలితాలను స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలియజేశారు.

మహిళల వాలీబాల్ ఫైనల్ పోటీలో గీతం వైద్యకళాశాల జట్టుపై గీతం బెంగళూరు స్కూల్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 2-0 స్కోర్‌తో విజయం సాధించింది.పురుషుల వాలీబాల్ ఫైనల్ పోటీలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశాఖ జట్టు పై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ జట్టు 2-0 స్కోరుతో విజయం సాధించింది.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ జట్టు పై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు కబడ్డీ పురుషుల ఫైనల్స్‌లో 49-09 స్కోరుతో విజయం సాధించింది.హ్యాండ్ బాల్ పురుషుల ఫైనల్ పోటీలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంళూరు జట్టు పై గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశాఖ జట్టు 9-5 స్కోరుతో విజయం సాధించింది.

పురుషుల చెస్ పోటీలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు విజయం సాధించగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ జట్టు ద్వితయస్థానంలో నిలిచింది. .

**తేది: 7-3-2018,**

**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం

పత్రికా సంబంధాల అధికారి